రైటర్లతో ములుగు ఎస్పీ సమావేశం

ములుగు రూరల్, ఏప్రిల్ 1 : జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న రైటర్లతో ములుగు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ సోమవారం ఆయన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎఫ్ఐఆర్ పార్ట్-1, పార్ట్-2, చార్జిషీట్ రూపొందించడం వంటి అంశాలను వారికి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ రైటర్లు తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని బాధితులకు సత్వర న్యాయం అందించేలా పనిచేయాలన్నారు. జిల్లాలో తరచూ నేరాలు, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి పోలీస్ శాఖ ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ రాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

కాటారం, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, మహిళా అధ్యక్షురాలు సౌజన్యరెడ్డి తెలిపారు. సమావేశానికి బీఆర్ఎస్ పెద్దపల్లి లోక్ సభ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ హాజరు కానున్నట్లు వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సమావేశానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ సమావేశానికి తరలిన నాయకులు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 1 : హనుమకొండ ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాలులో సోమవారం నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ స్థాయి సమావేశానికి భూపాలపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వారిలో భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్‌చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పార్టీ భూపాలపల్లి అర్బన్, మండలాధ్యక్షులు కటకం జనార్దన్, పిన్‌రెడ్డి రాజిరెడ్డి, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, కౌన్సిలర్లు బానోత్ రజితా జుమ్లాల్, ఆకుదారి మమతా రాజమల్లు, మంగళపెల్లి తిరుపతి, ముంజంపెల్లి మురళీధర్, బద్ది సమ్మయ్య, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, పానుగంటి హారికా శ్రీనివాస్, నూనె రాజు, దార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, అంబాల జగదీశ్, నాయకులు బీబీ చారి, కరీం, కుమార్, మోతె రాజు, నలిగేటి సతీశ్‌కుమార్, శేఖర్, రాములు, బుర్ర రాజు, కుమార్‌రెడ్డి, తిరుపతమ్మ, స్వప్న తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ములుగు రూరల్, ఏప్రిల్ 1 : బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో హైదరాబాద్‌కు చెందిన లతారాజా ఫౌండేషన్ వారు ముద్రించిన 'డాక్టర్ అంబేద్కర్ ఎవరు? ఆయన ఏం చేశారు?' అనే పుస్తకాలను బొజ్జా తారకం ట్రస్ట్ ప్రతినిధి జన్ను సాంబయ్యతో కలిసి ఎస్సై ఆవిష్కరించి సిబ్బందికి పంపిణీ చేశారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, త్యాగాలు తెలియడానికి, యువతలో చైతన్యం వచ్చేందుకు ఆయన పుస్తకాలు దోహపడుతాయన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్, యశ్వంత్, రఘు, యాకోబు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

ఏటూరునాగారం, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టు వద్ద రూ. 2.49 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన బట్టల వ్యాపారి జరీనా హన్మకొండ వైపుకు కారులోవెళ్తుండగా తనిఖీ చేయగా నగదును పట్టుబడినట్లు తెలిపారు. నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో జిల్లా ఎన్నికల అధికారికి అప్పగించినట్లు తెలిపారు.

డిగ్రీ కాలేజీలో క్విజ్ పోటీలు

ఏటూరునాగారం, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిన్నా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని, వివిధ పోటీ పరీక్షల్లో రాణించాలనే ఈ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవీందర్, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి, హెచ్‌వోడీ లు సీహెచ్ వెంకటయ్య, కే రమేశ్, డాక్టర్ ఎం విజయలక్ష్మి, రమేశ్‌కుమార్, డాక్టర్ బీ రేణుక, కనీస్ ఫాతిమా, జ్యోతి, నవీన్, సంపత్, సురేశ్ పాల్గొన్నారు.

తాగునీటి కొరత లేకుండా చూడాలి

గణపురం, ఏప్రిల్ 1 : గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ సూచించారు. సోమవారం గాంధీనగర్, గణపురం, కొత్తపల్లి గ్రామాలల్లోని వాటర్ ట్యాంకులు, పైప్ లైన్లను మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ పరమేశ్వరి, ఏఈ ప్రశాంత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పైప్ లైన్ల లీకేజీలు లేకుండా ముందస్తుగా మిషన్ భగీరథ సిబ్బంది చేత మరమ్మతులు చేయించాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలన్నారు. వారి వెంట కార్యదర్శి విజేందర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, THIRUNAHARI SATYANARAYANA (New Name) previously called SATHYANARAYNA (Old Name) R/o H.No. 35-2-2, Gopalapuram, Opp: Grampanchayathi Office, Hanamkonda, Bheemaram (Rural), Po: KC Colony, Warangal Urban Dist-506015, TS india.

NTW-000

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★మెడికల్ షాప్ Boys/ ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర: GUARDIAN HOSPITAL, ములుగు 'X' రోడ్, WGL. 12 to 2pm.

NTW-369

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

నర్సరీల పరిశీలన

మండలంలోని గాంధీనగర్, గణపురం గ్రామాల్లోని నర్సరీలను సోమవారం ఎంపీడీవో పరిశీలించారు. వందశాతం మొక్కలు బతికేలా చూడాలన్నారు. ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పట్టాలన్నారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్, కార్యదర్శులు రాకేశ్, విజేందర్, ఎఫ్ఏలు దూలం శ్రీదేవి, రామకృష్ణ తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల, ఏప్రిల్ 1 : అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని తిరుమలాపురం వద్ద ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్, ఓనర్లు ఉట్ల అనిల్, దేవ సతీశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ వెల్లడించారు.

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

- మొదటి విడుతలో 22 కేంద్రాలు ప్రారంభం
- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం, ఏప్రిల్ 1 : రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఏటూరునాగారం ఆకులవారి గణపురంలో సోమవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్‌జీతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏటూరునాగారం రైతువేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలుపై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ములుగు జిల్లాలో 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతలో సోమవారం నుంచి 22 ప్రారంభిస్తున్నామన్నారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో 3 చొప్పున, వెంకటాపురంలో 2, కన్నాయిగూడెం, వాజేడులో ఒకటి కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ రెండో వారంలో మరో 73, మూడో వారంలో 49 కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయాలన్నారు. గ్రేడ్ ఏ ధాన్యానికి రూ. 2,203, సాధారణ రకానికి రూ. 2,183 చెల్లిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు వద్ద అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు. రైతులు పంట మార్పిడిపై దృష్టి పెట్టేలా, వేసవిలో తక్కువ నీటితో పండించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి, డీఏవో విజయ్ చంద్ర, డీసీవో సర్దార్‌సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక తహసీల్దార్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ములుగు రూరల్ : వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నుంచి రక్షించుకోవాల్సిన సూచనల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, డీఎంహెచ్‌వో అప్పయ్య, డీపీవో స్వరూప, ప్రోగ్రాం ఆఫీసర్ పవన్ పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

తాగునీటి సరఫరాతో పాటు ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటి కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ శ్రీనివాస్‌రావు, ఎస్ఈ మల్లేశం, పౌర సరఫరాల మేనేజర్ రాంపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, మార్కెట్ కార్యదర్శి సుచరిత, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- రైతులు మద్దతు ధర పొందాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 1 : రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 10 వరకు అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తే పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనల కోసం జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్‌లను రైతులు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, డీఎం రాఘవేందర్, డీఆర్డీవో నగేశ్, డీపీవో విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్ : ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్రూం, భూ సమస్యలు, పెన్షన్ తదితర సమస్యలపై 32 అర్జీలు వచ్చాయన్నారు. వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించామని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ నుంచి సిఫారసు చేసిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మంగపేట, ఏప్రిల్ 1 : మండలంలోని కమలాపురంలో సోమవారం సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం గోవింద్‌చౌహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,203, సాధారణ రకానికి రూ. 2,183 చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం అప్పారావు, సీసీలు తార, శ్రీను, శ్రీఆంజనేయ గ్రామ సమాఖ్య సిబ్బంది, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

వెంకటాపురం (నూగూరు)లో..

వెంకటాపురం (నూగూరు) : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో శ్యామ్, సొసైటీ సిబ్బంది పూర్ణ, సుధ తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేస్తున్న శ్యామ్‌సుందర్‌రెడ్డి

ములుగు రూరల్, ఏప్రిల్ 1 : మండలంలోని కాసిందేవిపేటలో నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి వరంగల్ రత్న హోటల్ యజమాని ముప్పిడి శ్యామ్‌సుందర్‌రెడ్డి రూ. లక్ష విరాళంగా అందజేశారు. అలాగే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ రూ. 25 వేలు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అహ్మద్‌పాషా మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం గ్రామస్తులతో పాటు పరిచయస్తుల నుంచి విరాళాలు సేకరిస్తున్నామని, దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పురుషోత్తంరావు, గౌరవ అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నబోయినపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

ఏటూరునాగారం, ఏప్రిల్ 1 : మండలంలోని చిన్నబోయినపల్లిలో కేయూ ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ కే రాధిక మాట్లాడుతూ గ్రామంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక క్యాంపు కొనసాగుతుందన్నారు. ఇక్కడ సమస్యలేమున్నాయి? పరిష్కార మార్గాలేమిటి ? అనే కోణంలో పరిశీలన జరపనున్నట్లు తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా గ్రామంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో వలంటీర్ల బృందం, ప్రిన్సిపాల్ వీ ఉమాదేవి, పీటీడబ్ల్యూఆర్‌డీసీ బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జ్వాలా ట్రస్ట్ సేవలు అభినందనీయం

మంగపేట, ఏప్రిల్ 1 : జ్వాలా ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్ బాబా సాహెబ్ గీతే అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో సోమవారం పోలీసు శాఖ, జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ మండల రాజు, ఎస్సై రవికుమార్, ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూములు తిరిగి ఇవ్వాలి

టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గాజర్ల రాజు

మంగపేట, ఏప్రిల్ 1 : మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ అవసరాల కోసం 2006లో మాదిగల నుంచి కొలు పేరుతో తీసుకొని చెరువులు నిర్మించిన ఆరెకరాల ఇనాం భూములను తిరిగి ఇవ్వాలని టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గాజర్ల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఉత్పత్తి సమయంలో ఓ పారిశ్రామిక వేత్త, కొందరు గ్రామ పెద్దలు కలిసి మాదిగలకు సంబంధించిన ఆరు ఎకరాల ఇనాం భూములను తీసుకొని చెరువులు తవ్వించారని, భూములిచ్చిన వారి కుటుంబ సభ్యులకు పరిశ్రమలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. దళితుల భూముల్లో నిర్మించిన చెరువులను తొలగించి తిరిగి అప్పగించకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని రాజు హెచ్చరించారు.

గోశాలకు దాణా బస్తాల వితరణ

గణపురం, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం గోశాలకు భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రి వైద్యురాలు వంకదారు సుస్మిత సోమవారం దాణా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. వారికి అర్చకులు నరేశ్ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఫ్రాబెల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

గణపురం, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని ఫ్రాబెల్ మోడల్ హైస్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. బాల బాలికలకు సర్టిఫికెట్లు, నర్సరీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పబ్బ శివశంకర్, జగన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి

- రోడ్డు ప్రమాదాలు నివారించాలి
- సీఐ నాగార్జునరావు

కాటారం, ఏప్రిల్ 1 : రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని సీఐ నాగార్జునరావు సూచించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ, ప్రధాన కూడళ్లలో ఆటో, ట్రాక్టర్ల డ్రైవర్లకు సోమవారం వేర్వేరుగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లకు రేడియం, ఆటోలకు పోలీస్ గుర్తింపు స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించుకోవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మేడిపల్లి చెక్‌పోస్టు వద్ద చేపడుతున్న తనిఖీలను పర్యవేక్షించారు. ఆయన వెంట ఎస్సై అభినవ్, సిబ్బంది ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

చిట్యాల, ఏప్రిల్ 1 : శాంతి భద్రతల పరిరక్షణే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ కోరారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సీఐ విప్రాల్‌సింగ్, ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాబోయ్.. కంపు

- విలీన గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం
- మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్త
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

వేశాలపల్లి, జంగేడులో చెత్తాచెదారంతో నిండిపోయిన కాల్వలు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 1 : భూపాలపల్లి మున్సిపాలిటీలోని విలీన గ్రామాల్లో పారిశుధ్య పనుల నిర్వాహణ అస్తవ్యస్తంగా తయారైంది. విలీన గ్రామాల్లోని పారిశుధ్యంపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఆటకెక్కడంతో రోడ్లు, పురవీధులు మురుగు నీటి కాల్వల్లో పూడిక, చెత్తా చెదారం పేరుకుపోయి గ్రామాలన్నీ కంపుకొడుతున్నాయి. మున్సిపాలిటీ కార్మికులతో అధికారులు ఎక్కడ పని చేయిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. విలీన గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. దీంతో ప్రజలు రోగాల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే

విలీన గ్రామాలను పట్టణంలోని అన్ని వార్డులతో పాటు సమానంగా నిత్యం శుభ్రం చేయాల్సి ఉండగా, ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. వీధులను వారానికి ఒక్కసారి కూడా శుభ్రం చేయడం లేదని, తద్వారా రోడ్లపై దుమ్ము ఇండ్లల్లో ప్రవేశించి, ఆహార పదార్థాలపై పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వల్లో మట్టి, చెత్తాచెదారం పేరుకుపోయాయి. జంగేడులో కొన్ని నెలలుగా మురికి కాల్వలు తీయకపోవడంతో పిచ్చి మొక్కలు మొలిచాయి. ఈ గ్రామాలను మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి విలీన గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

శానిటేషన్ సమస్యను పరిష్కరిస్తాం..

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో శానిటేషన్ సమస్య ఉంది. గతంలో విలీన గ్రామాలపై ఎవరూ దృష్టి పెట్టలేదు. తద్వారా శానిటేషన్ అస్తవ్యస్తంగా మారింది. నేను వచ్చిన తర్వాత స్పెషల్ డ్రైవ్ పెట్టి పనులు చేయించాను. వారంలోగా విలీన గ్రామాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేస్తాం.

టీ రాజేశ్వర్, భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

బాధితులతో